

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న వీటీడీఏ మండలాధ్యక్షుడు కుమ్ర భీంరావ్

కమిషనర్‌కు వినతి

సిర్పూర్(యు) జనవరి 6 : మండలంలోని బాండేయ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలు ఏర్పాటు చేయాలని శనివారం హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ నర్సింహారెడ్డి తన కార్యాలయంలో వీటీడీఏ మండలాధ్యక్షుడు కుమ్ర భీంరావ్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాండేర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల శాతం పెరగడంతో విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా త్వరగా వసతి గృహాల ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

నర్సరీ పనుల పరిశీలన

వాంకిడి,జనవరి 6 : గ్రామాలన్నీ పచ్చదనంతో నిండి హరితవనాలుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఖమాన సర్పంచ్ పేందోర్ పవన్ అన్నారు. వాంకిడి మండలంలోని ఖమాన గ్రామ పంచాయతీలో నూతన నర్సరీ ఏర్పాటు పనుల ను శనివారం పరిశీలించి ప్రా రంభించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ పవన్ మాట్లాడుతూ, పచ్చదనాన్ని పెంచే దిశగా పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ చేయూతనందించాలన్నారు. నర్సరీలో పండ్లు, పూలు, వృక్షజాతి మొక్కలు పెంచి ప్రజలకు అందించాలని సూచించారు. నర్సరీల నిర్వహణకు ఉపాధిహామీ సిబ్బంది శ్రద్ధ చేపట్టాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దేవిదాస్, కారోబార్ అశోక్, ఉపాధిహామీ కూలీలు, పుష్పలత, మల్లేశ్, మౌనిక, గ్రామస్తులు సుధాకర్,మనోహర్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన అరిగెల

ఆసిఫాబాద్, జనవరి 6: నూతన సంవత్సరం సందర్భంగా జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు శనివారం కలెక్టర్ హేమంత్ సహదేవరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా జిల్లా రవాణాశాఖ అధికారి లక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు గోపాల్‌నాయక్ ఉన్నారు.

ఎమ్మెల్యే కోవ లక్ష్మికి శుభాకాంక్షలు

రెబ్బెన, జనవరి 6 : ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు నవేగాం సర్పంచ్ వడ్డె మాధవి పేర్కొన్నారు. నవేగాం గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరినట్లు ఆమె స్పష్టం చేశారు.

పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలి

- అదనపు కలెక్టర్ వేణు
- ముగిసిన దరఖాస్తుల స్వీకరణ
- ఈ నెల 17 వరకు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి

కాగజ్‌నగర్ : మున్సిపల్ కమిషనర్ అంజయ్యతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వేణు

కాగజ్‌నగర్, జనవరి 6: ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించిన వివరాలు పకడ్బందీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ వేణు సూచించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆయన శనివారం పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కమిషనర్ అంజయ్యతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రజా పాలన దరఖాస్తులు ఈ నెల 17 వరకు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేశ్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది క్రాంతి, బాపు, బంగారు శ్రీనివాస్ పాల్గొన్నారు.

• రెబ్బెనలో..

రెబ్బెన, జనవరి 6: ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని రెబ్బెన ఎంపీడీవో పరికిపండ్ల శ్రీనివాస్ సంబంధిత సిబ్బందికి సూచించారు. మండలంలోని గోలేటి గ్రామ పంచాయతీని సందర్శించి దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. దరఖాస్తు సంఖ్య, కులం, పుట్టిన తేదీ, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, మొబైల్ నంబర్, కుటుంబసభ్యుల వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అంజాద్‌పాషా, కార్యదర్శి జలందర్ పలువురు ఉన్నారు. .

• ముగిసిన దరఖాస్తుల స్వీకరణ

రెబ్బెన, జనవరి 6: మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో 94 కౌంటర్‌లలో ఏర్పాటు చేసిన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం శనివారంతో ముగిసినట్లు రెబ్బెన ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. దరఖాస్తు చేసుకొవటానికి వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవడంతో ఎవరు ఇబ్బంది పడలేదన్నారు.

• కెరమెరి మండలంలో..

కెరమెరి, జనవరి 6: ప్రజాపాలనల్లో ఇప్పటి వరకు సుమారు 9,500 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో మహేందర్ అన్నారు. ప్రజాపాలన చివరి గ్రామసభలు శనివారం మండలంలోని సాంగ్వీ, సాకడ గ్రామాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసే ప్రజలు తప్పులు లేకుండా నింపాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు తొడసం జగన్నాథ్‌రావ్, సుమిత్రబాయి, ఏపీవో మల్లయ్య ఇతర శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

• ముగిసిన ప్రజా పాలన

జైనూర్ జనవరి6 :మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో శనివారం ప్రజాపాలన ముగిసింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలనపై మండల కేంద్రం గిరిజన ప్రజలకు అవగాహన కల్పించారు. డీపీఆర్వో మాదంసెట్టి కృష్ణమూర్తి ఆదేశాలతో కళాకారులు తెలంగాణ సాంస్కృతిక సారథి పవార్ మోహన్ నాయక్, మరపా పురుషోత్తం ప్రజాపాలన కార్యక్రమం గురించి స్థానిక భాషల్లో అవగాహన కల్పించారు. గోండి కోలం భాషల్లో ప్రభుత్వ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సార్ మెడిలు అత్రం ఆనంద్‌రావ్, మహాగం రాయిసెంటర్ సార్ మెడి మేశ్రం బాదిరావు, జుగనక దేవ్ రావు, మక్తుర్ షావ్ ప్రజలు పాల్గొన్నారు.

• దరఖాస్తుల స్వీకరణ

వాంకిడి, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం గత నెల 28 నుంచి చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. శనివారం చివరి రోజు కావడంతో మండలకేంద్రంతో పాటు మండలంలోని 28 గ్రామపంచాయతీల్లో తెల్లవారుజాము నుంచే దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. దరఖాస్తుల స్వీకరణకు చివరిరోజు కావడంతో ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు

• ముగిసిన దరఖాస్తుల స్వీకరణ

వాంకిడి, జనవరి 6 : గత నెల 28 నుంచి చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. శనివారం చివరి రోజు కావడంతో వాంకిడి మండల కేంద్రంతో పాటు మండలంలోని 28 గ్రామపంచాయతీల్లో తెల్లవారుజాము నుంచే దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజు కావడంతో ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు.

• బెజ్జూర్‌లో మండలంలో ..

బెజ్జూర్, జనవరి 6 : గత నెల 28న ప్రారంభించిన ప్రజాపాలన గ్రామసభలు శనివారంతో ముగిశాయి. మండలంలో మొత్తం 22 గ్రామపంచాయతీల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. శనివారం నాటికి మొత్తం 9,800 దరఖాస్తులు స్వీకరించినట్లు ప్రత్యేకాధికారి వెంటకేశ్ తెలిపారు.

• ముగిసిన దరఖాస్తుల స్వీకరణ

పెంచికల్ పేట్,జనవరి 6 : మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో అభయ హస్తం ఐదు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ శనివారం ముగిసినట్లు తహసీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. మండలవ్యాప్తంగా మొత్తం దరఖాస్తు 4,955 వివిధ రకాల సమస్యలపై ప్రజలు తెల్లకాగితంపై 632 వినతులను అందించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

• ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేస్తాం

దహెగాం,జనవరి 6: ప్రజాపాలనలో వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేస్తామని ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. శనివారం వరకు జరిగినగ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నామన్నారు. మండలంలో 24 గ్రామపంచాయతీల్లో 8,881 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు.



గోలేటిలో దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న రెబ్బెన ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో అంజాద్‌పాషా

నర్సరీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

రెబ్బెన అటవీశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నర్సరీ కార్మికులు

రెబ్బెన, జనవరి 6 : మండల కేంద్రంలోని నర్సరీలో పని చేస్తున్న కార్మికులకు సంబంధించి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీ యూసీ జిల్లా ప్రధానకార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రెబ్బెన ఎఫ్ఆర్వో కార్యాలయం ఎదుట శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నర్సరీ కార్మికులకు చాలా రోజుల నుంచి వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నరన్నారు. వేతనాలు చెల్లించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. రెబ్బెన ఎఫ్ఆర్వో నిజామొద్దీన్, ఎఫ్ఎస్‌వో కొమ్ములు, సతీశ్, బీట్ ఆఫీసర్ దేవేందర్‌లు యూనియన్ నాయకులతో చర్చలు జరిపి 15 రోజుల్లో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ నర్సరీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్, ప్రధానకార్యదర్శి సంఘమిత్ర, కార్మికులు సుమలత, ఆనంద్‌రావు, సతీశ్, శంకరమ్మ, కవిత, దశరథ్, పెంటయ్య, తార, లక్ష్మి, కమల, నిర్మల పలువురు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

రెబ్బెన గురుకుల పాఠశాలలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

రెబ్బెన, జనవరి 6 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూ సంఘం కృషి చేస్తుందని పీఆర్టీయూ మండలాధ్యక్షుడు యస్. అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బత్తుల సదానందం, జిల్లా ఉపాధ్యక్షుడు ఖాదర్‌లు పేర్కొన్నారు. రెబ్బెన మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో శనివారం పీఆర్టీయూ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. కొత్త సంవత్సరంలో ఉపాధ్యాయులందరూ నూతన ఉత్తేజంతో విధులు నిర్వహించి మండలాన్ని విద్యా రంగంలో ముందు వరుసలో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో గురుకుల ఇన్‌చార్జి హెచ్ఎం చైతన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• క్యాలెండర్ ఆవిష్కరణ

లింగాపూర్, జనవరి 6 : మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో శనివారం ఎంపీడీవో జేఆర్ ప్రసాద్ చేతుల మీదుగా పీఆర్టీయూ సంఘం వారి నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు, ఉత్తమ్, వసంత్, జైపాల్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

• కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్, జనవరి 6 : పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, సర్‌సిల్క్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ఆవరణలో శనివారం పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఆ సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాబురావు, జిల్లా ఉపాధ్యక్షురాలు సునీత, మండల కార్యదర్శి సుజాత, సభ్యులు విజయలక్ష్మి, సత్యనారాయణ గౌడ్, విలాస్, పద్మజా, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

OWN BUSINESS OFFER

★ 18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల సమాచారం...

GST 5% వర్తించును

సంప్రదించండి: 91827 77676, 91827 77679

సర్క్యులేషన్: 91827 77671, 91827 77677

ఉద్యోగోన్నతి మరింత బాధ్యతను పెంచుతుంది

- ఎస్పీ సురేశ్ కుమార్

ఉద్యోగోన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందిస్తున్న ఎస్పీ సురేశ్‌కుమార్

ఆసిఫాబాద్, జనవరి 6: ఉద్యోగోన్నతి మరింత బాధ్యతను పెంచుతుందని ఎస్పీ సురేశ్‌కుమార్ అన్నారు. జిల్లా సివిల్ విభాగంలో ఏఎస్ఐలుగా పని చేస్తూ ఎస్సైగా ఉద్యోగోన్నతి పొం దిన ఆర్.తిరుమల, ఎం.రాములు, పీ.చంద్ర మిశ్రా, ఎం.భోజరావ్, ఆర్.వెంకటేశ్వర్‌లను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసుశాఖలో ఉద్యోగోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజల్లో పోలీస్‌శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజలకు సేవలందించేందుకు కృషి చేయాలని,కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

కాపాడిన చుక్కల దుప్పితో అటవీ అధికారులు,గ్రామస్తులు

పెంచికల్‌పేట్, జనవరి 6: వన్య ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అరుణ్‌రెడ్డి అన్నారు. అడవిలో సంచరించే చుక్కల దుప్పి దారితప్పి మండలంలోని లోడిపల్లి గ్రామంలోకి శనివారం ఉదయం రాగా వీధి కుక్కలు తరుముతుండడంతో గమనించిన గ్రామస్తుడు అలిశెట్టి ప్రసాద్ దానిని కుక్కల నుంచి కాపాడి అటవీ అధికారులకు సమాచారం అందించారు. అక్కడకి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు దుప్పిని కాపాడిన వ్యక్తిని ప్రశంసించి అనంతరం సమీప అటవీప్రాంతంలోకి వదిలిపెట్టారు. కార్యక్రమంలో ఎఫ్బీవో మహేశ్ వాచర్లు రాజేశ్, శ్రీనివాస్, వాజీద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అయోధ్య పూజిత అక్షింతల పంపిణీ

పెంచికలపేట్: ఎల్కపల్లిలో అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న గ్రామస్తులు

పెంచికల్‌పేట్,జనవరి 6 : మండలంలోని ఎల్కపల్లి, ఎల్లూరు, కమ్మర్‌గాం గ్రామాల్లో అయోధ్య పూజిత అక్షింతలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా పంపిణీ చేశారు. శనివారం ముందుగా ఆలయంలో అయోధ్య పూజిత అక్షింతలకు అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులు, భాజాభజంత్రీలతో, సంకీర్తనలు చేస్తూ ఊరేగింపుగా ప్రతిఇంటికి అయోధ్య పూజిత అక్షంతలను, అయోధ్య రామ మందిర ఫొటో, కరపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆలయ అర్చకులు, గ్రామపెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

• కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్ టౌన్ , జనవరి 6 అయోధ్య రాముడి అక్షింతలను శనివారం పట్టణంలోని గాంధీనగర్‌తో పాటు ఆయా వార్డుల్లో ఇంటింటికీ పంపిణీ చేశారు. రాముడి పూజిత అక్షింతలకు ముందుగా మహిళలు మంగళహారతులతో, భాజాభజంత్రీలతో ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రగా కాలనీలోని భూలక్ష్మి ఆలయానికి చేరుకుని పూజలు చేశారు. అనంతరం ఇంటింటా అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, శ్రీకాంత్,సత్యనారాయణ,నరేశ్, విజయ్,శివకుమార్, రాజు,నాగరాజు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

• ఆసిఫాబాద్‌లో..

ఆసిఫాబాద్,జనవరి6: ఆయోధ్య అక్షింతల పంపిణీ మండలంలో కొనసాగుతుంది.శనివారం జిల్లాకేంద్రంలోని బజార్‌వాడి, రాజంపేట, రావులవాడ, సందీప్‌నగర్, హడ్కోకాలనీ, కంచుకోటతోపాటు గోవింద్‌పూర్ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు శ్రీకాంత్, శ్రీరాములు, శ్రీనివాస్, వెంకట్ ,అరుణ్‌కుమార్,సురేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

రెఫరీ బోర్డు చైర్మన్‌గా నారాయణరెడ్డి

రెబ్బెన, జనవరి 6 : మండలంలోని గోలేటి గ్రామానికి చెందిన ఆర్.నారాయణరెడ్డి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రెఫరీ బోర్డు చైర్మన్‌గా ఎన్నికైనట్లు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ ప్రధానకార్యదర్శి రాజారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ సైన్స్ కళాశాలలో 6 నుంచి 10వ తేదీ వరకు జరిగే 69వ జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ సీనియర్స్ పురుషులు, మహిళల జట్టు టోర్నమెంట్‌లో చైర్మన్ పదవి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 1994 సంవత్సరంలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడలకు సంబంధించి రేఫ్రీ పరీక్షలు నిర్వహించగా అందులో ఉత్తీర్ణత సాధించిన నారాయణరెడ్డి అప్పటి నుంచి 2000 వరకు జాతీయస్థాయిలో జరిగిన అనేక టోర్నమెంట్‌లలో రేఫ్రీగా వ్యవహరించారు. 2000 సంవత్సరంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రెఫరీ బోర్డు సభ్యుడిగా కూడా విధులు నిర్వహించారు. ఐదుసార్లు జాతీయస్థాయి పోటీలు నిర్వహించి వాటిని విజయవంతం చేసి అందరితో శభాష్ అనిపించుకున్నాడు. ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డిని ఉమ్మడి ఆదిలాబాద్ ఒలింపిక్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు సర్సింగం, సంయుక్త కార్యదర్శి ఎస్.తిరుపతి, టాగ్‌ఆఫ్ వార్ ప్రధాన కార్యదర్శి భాస్కర్, సెపక్ తక్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రెడ్డి, గోలేటి షార్ప్ స్టార్ బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు, కోశాధికారి శంకర్, సీనియర్ క్రీడాకారు లు సాంబయ్య, లక్ష్మణ్, సదానందం, లింగారెడ్డి, గోపాల్, హరిలాల్, గుజ్జ మల్లేశ్, భీమ్లానాయక్, కుమ్మరి మల్లేశ్, రెడ్డి సతీశ్, శ్రీధర్, వి.సతీశ్, చిన్ని, తౌఫీక్ అహ్మద్‌లు అభినందనలు తెలిపారు.

భూవివాదంలో రైతు హత్య!

తిర్యాణి,జనవరి6 : మండలంలో రైతు హత్య కలకలం రేపింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. మండలంలోని రాజాగూడకు చెందిన ఆత్రం తిరుపతి(42) మాణిక్యపూర్ గ్రామ శివారులో 8 ఎకరాల భూమిని సాగుచేసుకుంటున్నాడు. ఈ క్రమంలో కొందరు సదరు భూమి మాది అని చెప్పి ప్రతిసారి అడ్డగించడమే కాకుండా తిరుపతిని బెదిరింపులకు గురిచేసేవారు. గ్రామశివారులోని మరోచేను వద్దకు శుక్రవారం రాత్రి 9.30 గంటల సమయంలో అడవిపందుల నుంచి పంటను రక్షించుకునేందుకు కావలికి వెళ్లిండు. తిరిగి ఉదయం వరకు రాకపోయేసరికి మృతుని కొడుకు ప్రసాద్ చేను వద్దకు వెళ్లి చూడడంతో తిరుపతి రక్తపు మడుగులో పడి ఉండడంతో తల్లి వద్దకు వచ్చి సమాచారం అందించాడు. దీంతో మృతిని భార్య కళావతి ఎస్సై రమేశ్‌కు తన భర్తను ఎవరో హత్య చేశారని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ తెలిపారు.

కరపత్రాల విడుదల

ఆసిఫాబాద్, జనవరి6 : మండలంలోని వావుదాం పంచాయతీ పరిధిలోని గంటలగూడ గ్రామంలో ని శ్రీ అన్నారం భీమయ్యక్ ఆలయ వార్షికోత్సవ కరపత్రాలను శనివారం సింగిల్‌విండో చైర్మన్ అలీబిన్‌హైమద్,కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఆది, సోమ వారాలు రెండు రోజుల పాటు ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తామని ఈసందర్భంగా కబడ్డీ పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.అసక్తి గల క్రీడజట్టు ఈ పోటీల్లో పాల్గొవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు గంగారం,కట్టి రావు, రాము,అనిల్,నీలకంఠరావ్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనాథ్

ఆసిఫాబాద్ టౌన్, జనవరి6 : జాతీయ స్థాయి అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షే మ గురుకులం విద్యార్థి ఎంపికయ్యాడు. గత నెల 22న నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ మినీ స్టేడి యం లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పదో చదువుతున్న రాజుపెట్ విక్కి ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా జట్టు తరపున ఆడి జట్టును ప్రథ మ స్థానం గెలుపొందడంలో ప్రముఖపాత్ర పోషించి రాష్ట్రం తరపున జాతీయస్థాయి ఎంపికైందని ప్రిన్సిపాల్ శ్రీనాథ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంపికైన విద్యార్థి ఈ నెల 10 నుంచి 15 వరకు రాజస్థాన్‌లోని బీకనీర్‌లో జరిగే జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొననన్నట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ రేసు ఉపేందర్,కవిత, సట్ల శంకర్ పీడీ, కోట. యాదగిరి పీఈటీ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు, హౌస్ మాస్టర్ పీ. సైదులు, నరసింహచారి కళాశాల అధ్యా పక బృందం అభినందించారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

దహెగాం: గిరివెల్లిలో విద్యుత్ షాట్ సర్కుట్‌తో కాలిపోయిన ఇల్లు,పత్తి

దహెగాం,జనవరి6: మండలంలోని గిరివెల్లి గ్రామానికి చెందిన కొటారి ఇస్తారి ఇల్లు విద్యుదా